# కోడిబుర్ర

పి. జయనారాయణ

"ఏమండీ! ఉప్మా చెయ్యి పాయసం చెయ్యని ఒకటే గోల చేస్తున్నారండి పిల్లలు!"

"మరి చెయ్యవే!"

"మరి వెర్మిసెల్లి పట్టండీ ఓ ఆరు ప్యాకెట్లు" అంది శ్రీమతి.

"ఆరెందుకు?"

"ఆరు ప్యాకెట్లు కొంటే ఓ కోడి గుడ్డు ఉచితమట. అన్నట్టు జ్ఞాపకమొచ్చింది... అలాగే ఓ డజను కోడిగుడ్లు పట్టండి."

"గుడ్లెందుకు?" అన్నాడు సుబ్బారావు.

"పాడిగేందుకు... లేకపోతే ఏమిటండీ ప్రతిదీ ఎందుకంటే ఏం చెప్పను? గుడ్లతో పాయసం చేద్దామని" అంది.

"ఏమో పాయసమో ఏమో!" సణుగుతూ వెళ్ళిపోయాడు సుబ్బారావు.

★★ ★★ ★★ ★★

"లేకపోతే ఏంటయ్యా నేను గుడ్లడిగితే నేను మాయకున్నని మాసి వట్టి పెంకులిస్తావా?" దబాయించాడు సుబ్బారావు!

"వట్టి పెంకులా? ఏం? వేళాకోళంగా వుందా?" అంటూ ఓ గుడ్డు తీసి, "కావాలంటే మాడు" అని పగల కొట్టాడు! ఖాళీ!

"హ్రరె!" అంటూ నోరెళ్ళ బెట్టాడు! మరో గుడ్డు తీసి పగల కొట్టాడు! అదీ అంతే! మరో గుడ్డూ... మరో గుడ్డు... అన్నీ అంతే! అంతా ఖాళీ! వట్టి బుర్రలు...!



మిసెస్ సుబ్బారావు మొదట ప్రయోగంగా ఓ గుడ్డును పగలగొట్టింది. విచిత్రం! అందులో ఏమీ లేదు. ఉట్టి బుర్ర! ఆశ్చర్యంతో రెండో గుడ్డు బద్దలు కొట్టింది. ఖాళీ! అందులోనూ ఏమీ లేదు. మూడో గుడ్డు బద్దలు కొట్టింది. అదీ అంతే! రెట్టింపయిన ఆశ్చర్యంతో అన్ని గుడ్లు బద్దలు కొట్టింది. అన్నీ అంతే! ఏమీ తోచక పెద్దగా కేకేసింది! అది విని పరుగున వచ్చాడు సుబ్బారావు.

"మాడండీ విచిత్రం! అన్ని గుడ్లూ ఖాళీవే! ఏమీ లేదు! కనీసం మీ మెదడు లోని మట్టి కూడా లేదిందులో! ఏ వెధవిచ్చాడండీ వీటిని! తీసికెళ్ళి వాడి మొహాన కొట్టరండి!" అంది శ్రీమతి రుసరుసలాడుతూ!

సుబ్బారావు ఆ గుడ్లు పెంకులన్నీ తీసికెళ్ళి సరిగ్గా ఆ గుడ్ల వ్యాపారి మొహాన కొట్టాడు!

"ఏమిటేమిటే దౌర్జన్యం! అసలిదంతా తినేసి వట్టి పెంకులన్నీ నా మీద విసురుతావా?"

"వట్టి పెంకులే కాబట్టి సరిపోయింది. లేకపోతేనా!"

"లేకపోతే?"

దుకారణం నిండా కోడిగుడ్ల నిల్లి పెంకులు! అది మాసి, "హోర్నానోయి నా కొంప ముంచాడోయి దేవుడో!" అంటూ పరిగెత్తాడు ఆ గుడ్ల వ్యాపారి! అతని వెనకే సుబ్బారావు!

★★ ★★ ★★ ★★

"ఏమయ్యా నీకేమన్నా న్యాయంగా వుందా? గుడ్లు సప్లయి చెయ్యమంటే వట్టి బుర్రలు సప్లయ్ చేస్తావా? నన్ను దివాళా తీస్తావా? సైగా!' అంటూ బావురుమన్నాడా గుడ్ల వ్యాపారి.

"వట్టి బుర్రలేంటి? మట్టి బుర్రల్లా మీరూనూ! నేను మీకు సప్లయ్ చేసింది కోడిగుడ్లు! అసలు సిసలైన కోడిగుడ్లుగా!" అన్నాడు అమాయకంగా!

గుడ్ల వ్యాపారి రెచ్చిపోయి, పక్కనే ఉన్న గుడ్లందుకుని అతనిపై విసరకొట్టాడు! తడితడిగా ఉందేమోనని అతను మదురు తుడుసుకొన్నాడు. ఆశ్చర్యంగా వుందే! ఏమీ లేదే! అతను తేరుకునేంతలో సుబ్బారావు నిల్లి పెంకుల్ని విసిరి కొట్టాడు. ఆ పౌల్ట్రీఫార్మ్ ఓనర్ కి ప్రాక్టీస్ కున్నంత పేషన్స్ ఉండబట్టి సరిపోయింది కనుక నే అతను పరిస్థితిని పగల కొట్టాడు! అది ఖాళీ! ఒకటి తర్వాత ఒకటి అన్నీ పగలగొట్టాడు. అన్నీ అంతే! వట్టి బుర్రలు! మట్టి బుర్రల మల్లే!!

ఇదెలా సాధ్యమని ముగ్గురు తర్జన భర్జనలు జరిపాక డాక్టర్ తుగ్లక్ ని పిలిపించి అన్ని కోళ్ళనీ, వాటి ఆహారాన్ని, మందులనీ పరీక్షించి ఓ నివేదిక తయారు చేయమన్నాడు. ఆ పౌల్ట్రీఫార్మ్ ఓనర్! డాక్టర్ తుగ్లక్ దవడ కండరం బిగుసుకుంది! వెన్నులో సన్నని వణుకు పుట్టింది! ఇక ముందిలాంటి పొరపాటు జరక్కుండా మాసుకోవాలని అప్పటికప్పుడే శపథం చేసుకున్నాడు! అయినా సర్దుకున్నాడు. కాసేపాలలో విని భుజాలెగరేసాడు! మరో గంటకి...!

"సర్ అన్నిటినీ పరీక్షించాము, అంతా సక్రమంగానే ఉంది! ఎక్కడా ఏ లోపమూ లేదు!"

ఏమీ తోచక అంతా గడ్డాలు, తలలు రాసుకోవడం మొదలెట్టారు.

"కాని సర్! అసలు విషయమేంటంటే...! ఇదీ నండీ" అన్నాడు డా: తుగ్లక్.

"హర్నీ తస్సదియ్యా! ఇదెక్కడి విడ్డూరంరా బాబు" అంటూ అంతా నోరెళ్ళ బెట్టారు. సుబ్బారావైతే మరీను. అతను నవ్వుతూంటే తల మొదలు అరికాలు వరకూ కదులుతూనే వుంటాయి! అలా నవ్వుతూనే ఇంటికి చేరుకున్నాడు. నవ్వుతూనే భార్యతో అసలు విషయం చెప్పాడు.

"ఆ కోళ్ళ ఫారంలోని కోళ్ళు కుటుంబ నియంత్రణ పాటిస్తున్నాయట మరి!! ఇంకా నవ్వుతూనే ఉన్నాడు సుబ్బారావు! మిసెస్ సుబ్బారావు అతనాశ్చర్యంగా మాస్తూ సణుక్కుంది.

"కోడి దిమాక్ అంటే ఇదేనేమో!"

★★ ★★ ★★ ★★

నిజమే! సుబ్బారావుకే మాత్రం తెలివున్నా ఆ విచిత్రమైన గుడ్ల సంఘటన నీ స్థానిక దృష్టికి తెమ్మంటే వాడు! ఆ మ్యాప్ ఐటం కష్టమ్స్ వాళ్ళ దృష్టి కొమ్మండేది! వాళ్ళు మాటర్ సర్వ్ చేసి, అతి కీలకమైన డాక్టర్ తుగ్లక్ . పాత్రతో సహా ఓ పెద్ద స్మగ్లింగ్ రాకెట్ ని పట్టుకొనేవారు! డాక్టర్ తుగ్లక్ ఆధ్వర్యంలో అని సున్నపు బట్టీలతో చేసిన నకిలీ ఎగ్ షెల్స్ అని తేలేది! ఇవేమీ జరగలేదు! ఎందుకంటే సుబ్బారావుది...! వెల్! మిసెస్ సుబ్బారావునే అడగండి!.